# మధిర గులాబీ మయం




2 లో

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం 26, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




ఊరూరా అభివృద్ధి..
గడపగడపకూ
సంక్షేమం
బీఆర్ఎస్ ఆత్మీయ
సమ్మేళనంలో
శ్రేణులకు
పిలుపునిచ్చిన మంత్రి
పువ్వాడ

# సమన్వయంతో ముందుకు సాగుదాం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని, అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారి ఆదేశాల మేరకు ఎర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు.కేసీఅర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావాలనే పట్టుదలతో గులాబీ నేతలు కృషి చేయలని సూచించారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, మూడోసారి గెలిపించి మళ్ళీ సీఎం కేసీఆర్ కి ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రజక సంఘం రాష్ట్ర నాయకులు రెగళ్ళ కొండల అధ్వర్యంలో పలువురు మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.రఘునాధపాలెం మండలం వెపకుంట్ల గ్రామం నుండి సీపీఐ (ఎం ఎల్) పార్టీ నుండి శీలం మల్లయ్య అధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్టాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎక్కడికక్కడ వివరించాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్ధరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు చెప్పాలని హితబోధ చేశారు.






# పేదలకు అండ ఎర్రజెండా

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

పేదలకు ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.మండలంలోని గోళ్లపాడు గ్రామంలో మంగళవారం సిపిఎం విస్తృతస్థాయి సమావేశం కొండం కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడారు.ఖమ్మం రూరల్ మండలం కమ్యూనిస్టులకు కంచుకోటని, ఈ ప్రాంతంలో అనేకమంది పోరాట యోధులు భూస్వాములకు,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలవడంలో ఎర్రజెండా ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటుందన్నారు.ఇళ్ల స్థలాల కోసం,సాగునీరు కోసం,తాగునీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు.పంట గిట్టుబాటు ధర కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కూడా కమ్యూనిస్టులదేనన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, సీతారామ ప్రాజెక్టు లను నిర్మించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేశానని గత స్మృతులను గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు లౌకిక పార్టీలతో జతకడతామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య,వడ్లమూడి నాగేశ్వరరావు, సిలువేరు బాబు, కారుమంచి గురవయ్య,పిట్టల రవి, పొన్నం మురళి, బాణోత్ రాజు, ఎస్కే.యాకోబు, జానీ, కొప్పుల రామయ్య, మందాటి కృష్ణారెడ్డి, యండ్లపల్లి వెంకటరామయ్య, నాగేశ్వరరావు,రత్నం, రాంబాబు,రాజబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ని విమర్శిండం సిగ్గు చేటు

అభివృద్ధి ఏది అని అడిగితే విమర్శల

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ కృషి

విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

నిరుద్యోగ నిరసన ర్యాలీ విజవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్




కాంగ్రెస్ చేసిన కృషితో నేడు పదవులు అనుభవిస్తున్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేసిన నిరుద్యోగ యువతకు, అభిమానులకు, కార్యకర్తలకు, ట్రాఫిక్ ఇబ్బందులను కంట్రోల్ చేసిన పోలీస్ వారికి, సహకరించిన వాహన దారులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, తగు కవరేజీ ఇప్పించిన ప్రింట్ మరియు పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ మిగతా జిల్లాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.అంతే కాకుండా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క 400 కిలోమీటర్ల పాదయాత్ర విజవంతంగా పూర్తి చేసినందుకు విక్రమార్క గారికీ కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పోరాటానికి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక జిల్లాలో బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని,ఇప్పుడున్న ప్రజా ప్రతినిధుల్లో ఏ ఒక్కరిది కాంగ్రెస్ ని విమర్శించే స్థాయి కాదని ఆ అర్హత కూడా లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ చేసిన కృషి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు,జిల్లా %బాజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మిక్కిలినేని నరేందర్,ముస్తఫ,పల్లెబోయిన చంద్రం,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి పాల్గొన్నారు.

# మధిర గులాబీమయం..

**ఎటుచూసినా గులాబీ జెండా రెపరెపలే**

**వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీ పై గులాబీ జెండా ఎగరవేస్తామని నినాదాలు**

**అంచనాలను మించి విజయవంతమైన మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ.**

**జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపుమేరకు వేలాదిగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు**

**ఐదు ఐదు తీర్మానాలకు గులాబీ శ్రేణుల హర్షధ్వానాలతో ఆమోదం**





మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ గారి ఆదేశాల మేరకు మంగళవారం నాడు మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ నందు జడ్పీ చైర్మన్, పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ప్రతినిధుల సభ అంచనాలను మించి విజయవంతం అయింది లింగాల కమల్ రాజు గారి పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాది గా తరలివచ్చారు ముందుగా పార్టీ ఆవిర్భావం సందర్భంగా సభ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను లింగాల కమల్ రాజు గారు, కొండబాల కోటేశ్వం రావు ఆవిష్కరించారు అనంతరం సభను ప్రారంభించి అమర వీరుల కోసం రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు సభ ప్రారంభం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు అలానే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల తో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి పార్టీ శ్రేణుల హర్షధ్వానాలతో వాటిని ఆమోదించారు కార్యక్రమం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు, రాష్ట్ర సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని హ్యాట్రిక్ ముఖ్య మంత్రి కేసీఆర్ అని స్పష్టం చేశారు అలానే మధిర అసెంబ్లీ పై కూడా వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు ప్రజా సమస్య లు, అభివృద్ధి పట్టకుండా తన స్వార్ధ రాజకీయాల కోసం మధిర ప్రజల ఓట్ల తో గెలిచి ఇక్కడ ప్రజలను గాలికి వదిలేసిన ప్రస్తుత ఎమ్మెల్యే భట్టి విక్రమార్క గారి పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుం దని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అడ్డుపడ్డ ఆగకుండా కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి పనులు చూపించి ఓట్లు అడిగే దమ్ము మాకుందని మూడు సార్లు మధిర ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే గా గెలిచిన భట్టి విక్రమార్క మధిర కు ఎం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు అక్కడ ఏమి చేసేది లేదు కానీ ఇక్కడికి వచ్చి ప్రజలకు మాయ మాటలు చెబుతారని అలాంటి వారికి ఎన్నికల్లో ప్రజ లు తగిన గుణపాఠం చెప్పి కేసీఆర్ గారికి అండగా నిలవాలని అన్నారు. యావత్ దేశం మొత్తం కేసీఆర్ గారి పాలన కోరుకుంటున్నట్లు వారు తెలిపారు ప్రధాని మోదీ పాలనలో దేశం వెనుకబాటుకు గురవు తుందన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్ వర్గాలకు అప్పగించి దేశ ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, నాయ కులు, అనుబంధ సంఘాల నాయకు లు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. మధిర నియోజ కవర్గ కేంద్రం మధిర పట్టణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతి నిధుల సభలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బొమ్మెర రామూర్తి తదితరులు ఉన్నారు.



## వైద్యవిద్యా డైరెక్టర్ రమేష్ రెడ్డికి ఘన సత్కారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మెడికల్ కళాశాలకు 100 సీట్లతో కూడిన ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పరిశీలన నిమిత్తం చేసిన ఖమ్మం విచ్చేసిన వైద్య విద్యా డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డిని టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ సాగర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నందగిరి శ్రీను నాయకులు రామారావు సాయి కృష్ణ ఇతర ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

## తమ్మినేనికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినతి




ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

సీసీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం గోళ్లపాడులో తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.తాము ఉద్యోగంలో చేరి నాలుగేళ్లు పూర్తయిందని,తమను రెగ్యూలర్ చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని కోరారు.సీఎం కేసీఆర్ దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని తమ్మినేనికి విన్నవించారు.సానుకూలంగా స్పందించిన తమ్మినేని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యను స్వయంగా సిఎం కేసీఆర్ ను కలిసి తెలియజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాతీ కార్యదర్శులు శ్రీనివాసరావు,రామకృష్ణ,చంద్రశేఖర్,రాధ,సాయి,భవ్య,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిఓడబ్ల్యూ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కారేపల్లి, కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా స్థాయి క్లాసులు ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో వై.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 27 28 తేదీలలో క్లాసులు నిర్వహించబడును ఈ క్లాసులకు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ గాదె ఝాన్సీ అక్క సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మదన్న పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి అందె మంగక్క అనసూయ గారు టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పి మణి గారు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మక్క వై జానకి పాల్గొని నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు గృహ హింస అత్యాచారాలు వరకట్న వేధింపులు అసమానతలు మూఢనమ్మకాలపై చట్టాలు రిజర్వేషన్లపై తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర నిర్మాణం పని విధానం అనే తదితర అంశాల పై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించబ డును ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పత్రికాముఖంగా కోరుతున్నాం.

## మధిర లో పోటీ చేస్తాం.. గెలుస్తాం



**సిపిఐ(ఎం) మధిర ఇంచార్జ్ పాలడుగు భాస్కర్**

చింతకాని, కెరటం న్యూస్

కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న మధిర నియోజకవర్గంలో ఈసారి సిపిఐ (ఎం) పార్టీ పోటీ చేస్తుందని పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు మంగళవారం పార్టీ చింతకాని మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటాల గడ్డ మధిర నుంచి గతంలో ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో ఉండేదని వచ్చే ఎన్నికల్లో మధిర నుంచి సిపిఎం పార్టీ గెలిచి అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ హిందూ ముస్లింల మధ్య శత్రుత్వాన్ని పెంచి పోషిస్తుందని ఇలాంటి మతోన్మాద ప్రభుత్వాన్ని గద్దె దించాల న్నారు సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) పార్టీ మధిర నియోజకవర్గంలో పూర్వవైభవాన్ని పొందుతుందన్నారు. ఈ సమావేశం లో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు నన్నక కృష్ణమూర్తి, తోటకూర వెంకట నరసయ్య ఆలస్యం రవి దేశబోయిన ఉపేందర్, కాటబత్తిన వీరబాబు, పులి యజ్ఞ నారాయణ గడ్డం రమణ పాల్గొన్నారు.

## వెంకట్యాతండా యువకులు బాధితులకు చేయుత

**సోమ్లా నాయక్ దశదినకర్మలకు క్వింటా బియ్యం వితరణ**

కారేపల్లి, ఏప్రిల్ 25 (కెరటం న్యూస్):



బాధిత కుటుంబాలకు మేమున్నామంటూ గ్రామ యువకులు భరోసాను కల్పిస్తున్నారు. కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో యువకులు బాధిత కుటుంబాల తోడుగా మేము సైతం అంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఏ కుటుంబంలోనైనా సంఘటన చోటు చేసుకున్న ఆ కుటుంబానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించి మానవతాన్ని చాటుకుంటున్నారు. గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో జర్పుల సోమ్లా మృతి చెందడంతో వారి చిత్రపటానికి యువ నేతలు, యువకులు ఘన నివాళులు అర్పించి, మృతుడి దశదినకర్మలకు క్వింటా బియ్యంను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు బానోత్ బాలునాయక్, మాలోత్ శోభన్ బాబు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్ నాయక్, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, గుగులోతు (డాక్టర్) బాబూలాల్, భూక్య బావు సింగ్, గుగులోత్ పరుశురాం, అంగోత్ బన్సిలాల్,శివ లాల్, బానోత్ బావు సింగ్,రాందాస్, భుక్య బిచ్చు, యువ నాయకులు వాంకుడోత్ అఖిల్, ఇస్లావత్ మోహన్, గుగులోత్ సోనియా, బానోత్ ప్రేమ్, చంటి, యువకులు జర్పుల వీరన్న, అఖిల్, ఉపేందర్, విజయ్, మహేందర్, బావుసింగ్, మల్సుర్, సాయి, ఇంద్రజిత్ నాయక్, బాధిత కుటుంబ సభ్యులు జర్పులా బావు సింగ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టండి

**రోడ్డెక్కిన ఉపాధ్యాయ కుటుంబాలు**

**13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుటి శాంతి ర్యాలీలో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిరసన**

**జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం**

**16 నెలల సుదీర్ఘ నిరీక్షణ చిన్నాభిన్నం అవుతున్న కుటుంబాలు**

**ముఖ్య మంత్రి మాటని నిలపాలని వేడుకలు..**

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఉపాధ్యాయ దంపతుల బదిలీల కోసం సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులు 13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుట తమ పిల్ల పాపలతో సహా కుటుంబాలుగా శాంతి ర్యాలీ నిర్వహించారు . జీవో 317 అమలులో భాగంగా ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు కేటాయించాల్సి ఉంది కాని కొన్ని సాంకేతిక కారణాల వలన 13 జిల్లాల్లో దంపతులు బదిలీలు నిలిచిపోయాయి . 16 నెలల క్రితం నిలిచిపోయిన బదిలీలు నేటికీ పూర్తవలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు . దీంతో వందలాది ఉపాధ్యాయ దంపతులు భర్త ఒక జిల్లాలో , భార్య మరో జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు . 24వ తారీకు చివరి పని దినం కావడంతో విధులు పూర్తి చేసుకున్న అనంతరం 25వ తారీఖున 13 జిల్లాల్లో కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ దంపతులు తమ పిల్లాపాపలతో కుటుంబాలుగా శాంతి ర్యాలీ నిర్వహించారు . 2021 డిసెంబర్లో ఉపాధ్యాయుల జిల్లా కేటాయింపు ప్రక్రియ పూర్తవగా , అందులోనే భాగమైన దంపతులను ఒకే జిల్లాకు చేర్చాల్సిన విషయం నేటికీ అపరిష్కృతం గానే ఉంది . దీంతో ఉపాధ్యాయ దంపతులు భర్త భార్య ఒకే జిల్లాలు చేరుకోవడం కోసం గడిచిన 16 నెలలుగా






ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకుంటూనే ఉన్నారు. గడిచిన జనవరిలో స్కూల్ అసిస్టెంట్ విభాగంలోని 615 మందికి రీ అలెకేషన్ ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వం, మరొక 1600 మందికి స్పౌజ్ కోటాలో ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది . వీరంతా 2022 జనవరి నుంచి ఉపాధ్యాయ దంపతులు బదిలీల కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు . ఉపాధ్యాయ కుటుంబాలు, విద్యా బోధనపై ప్రభావం ఉందని తెలిపారు. 16 నెలలుగా స్పౌజ్ బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. భర్త ఒక జిల్లా , భార్య మరొక జిల్లాలో విధుల్లో ఉండడం తో రెండు కుటుంబాలు గా విడిపోయి బతుకుతున్నారు . పిల్లలను అయితే హాస్టల్లో, లేకుంటే చెరొకరుగా పంచుకొని కాలం వెళ్లదీస్తున్నారు. వయోదికులైన తల్లిదండ్రులను చూసు కోలేని పరిస్థితుల్లో ఉపాధ్యా య కుటుంబాలు తీవ్ర మానసిక ఆందోళనకు లోనవు తున్నాయి. ఈ పరిణామాలు విద్యా బోధన నాణ్యత, సమర్థత, నైపుణ్యం పై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతున్నాయని అన్నారు . ముఖ్యమంత్రి మాటే ముద్దు దంపతులు విడిగా వద్దు . ఉద్యోగస్తులైన దంపతులు ఒకే చోట పని చేస్తేనే ఉత్పాదకత పెరుగుతుందని గౌరవనీయు లైన ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర రావు పలుమార్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించారు . అంతేకాక ఉపాధ్యాయ దంపతులను ఒకే జిల్లాకు చేర్చేందుకు వీలుగా మేము 1655 ను రూపొందించారు . కానీ ఈ ఉత్తర్వులేవి అమలు కాకపోవడం వందలాది ఉపాధ్యాయ కుటుంబాలకు శాపంగా మారింది . తమ సమస్యను పరిష్కరించవలసిందిగా గడిచిన 16 నెలలుగా ఉపాధ్యాయ దంపతులు అధికార పార్టీ పెద్దలు , మంత్రుల చుట్టూ , అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు . అయినా నేటి కి వీరి సమస్య సమస్యగానే ఉంది . ఇప్పటికైనా కరుణించండి అని వేడుకున్నారు . ఈ విద్యా సంవత్సరం కూడా పూర్తవడంతో తమ భవిష్యత్తు ఏంటి అనే ఆందోళనలో ఉపాధ్యాయ దంపతులు ఉన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం వారు పెద్ద మనసుతో తమ బాధను అర్థం చేసుకొని బదిలీలను వెంటనే చేపట్టాలని కలెక్టర్లకు విన్నవించుకున్నారు . ఇక ఎంత మాత్రమూ ఈ వేదన భరించలేమని మహిళా ఉపాధ్యాయులు కంటతడి పెట్టుకున్నారు . మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ , ఎస్జీటీ , భాషా పండితులు స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని వారు ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్పాస్ ఫోరమ్ ఖమ్మం బాధ్యులు బి.అమృ, ఎం.కోటి, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎస్.విజయ్, బి.శ్రీరామ్, సరస్వతి, సక్కుబై, సునీత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



సోమవారం జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్ నిరుద్యోగిగా చేయడమే తమ అసలైన లక్ష్యం అని అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సోనియమ్మ ఆకాంక్షలను సాధించడమే తమ ఎజెండా అని తెలిపారు. ఇందుకు కాంగ్రెస్ ప్రతి కార్యకర్త నడుం బిగించాలని తెలిపారు. టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నిరుద్యోగ పోరుబాట పట్టిందని రాష్ట్రంలో అన్ని జిల్లాలో నిరుద్యోగ నిరసన ర్యాలీ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నగర, డివిజన్ అధ్యక్షులకు, కార్పొరేటర్లకు, మండల అధ్యక్షులకు, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఐ

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం/కొత్తగూడెం, కెరటం న్యూస్ :



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. పర్యట నలో భాగంగా ముదిగొండ, ఖమ్మం, పాల్వంచ, లక్ష్మీ దేవిపల్లి, కొత్తగూడెం, కల్లూ రు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారు. పలు శుభకార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాల యం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి-తమ్మినేని

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలం లోని గోళ్లపాడు, పొన్నెకల్లు గ్రామాల్లో మంగళ వారం తమ్మినేని పర్యటించి తడిసిన ధాన్యాన్ని, నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భ ంగా తమ్మినేని మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి మామిడి తోటలకు 50 వేలు,వరి పంటకు 30 వేలు,మొక్కజొన్న రైతులకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విషయమై



ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్వయంగా కలిసి రైతుల బాధలను వివరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండి రమేష్,ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,తోట పెద్ద వెంకట రెడ్డి,వరగాని మోహన్ రావు,వీరయ్య,యండపల్లి వెంకట రామ య్య, కొప్పుల రామయ్య,పుచ్చకాయల నాగేశ్వరరావు, కొండం కరుణాకర్, చామకూరి రత్నం, వడ్లమూడి నాగేశ్వ రరావు, కారుమంచి గురవయ్య, కొప్పుల ఉపేందర్, సిలువేరు బాబు,న ాతలపాటి రామారావు, కొల్లిపాక ఉపేందర్,కోటి నాగేశ్వరరావు, కొలిపాక రాజు,జి.బుచ్చి రాములు,కొత్త దర్గయ్య పాల్గొన్నారు.

# తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ గంగా జమున తేహేజీబ్ కు ప్రతిక అని ఇక్కడ మత రాజకీయాలకు తావు లేదని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , అబ్దుల్ రెహమాన్ , ఎస్ కే. నజిమ హెచ్చరించారు . మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు




మాట్లాడారు . తొలుత బద్రు నాయక్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర హోం మంత్రి తాము అధికారంలో వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం బాధ్యతరాహిత్యమన్నారు . భారతదేశంలోని ముస్లింలు , ఎస్సీ , ఎస్టీల కన్నా దరిద్రరేఖ కింద జీవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వమే గతంలో నియమించిన కమిషన్లు తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . సామాజిక ఉద్యమకారుడు అబ్దుల్ రెహమాన్ , న్యాయవాది ఎస్కే. నజిమ మాట్లాడుతూ. సచార్ , రంగనాథ కమిషన్ లు హెచ్చరించి వారికి కూడా రిజర్వేషన్ అమలు చేయాలని చెప్పిన సంగతిని పాలకులు పెడ చెవివి పెట్టడం సమంజసం కాదన్నారు . గుజరాత్ , యూపీ వంటి రాష్ట్రాలలో హిందూ బి ముస్లిం పేరుతో అమలు చేస్తూ వస్తున్న సమాజ విభజన మంచిది కాదన్నారు . ఎల్ హెచ్ పి ఎస్ మహిళా అధ్యక్షురాలు ఉపేంద్ర నాయక్ , నాయకులు బండి రవి , రవీందర్ నాయక్ , రమ్య , వీరన్న నాయక్ , కోటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు ఘటన బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును పంపిణీ

**బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మంత్రి పువ్వాడ.**

**నలుగురు మృతులకు రూ.40 లక్షలు, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డవారిని రూ.10 లక్షలు పంపిణీ.**

**జిల్లా కలెక్టరేట్ నందు ఆయా చెక్కులను అందజేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియ ను బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు, గాయపడ్డ వారికి ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన చెక్కులను స్వయంగా అందజేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే రాములు నాయక్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు గారు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్దమంగళవారం జిల్లా కలెక్టరేట్ నందు బాధిత కుటుంబాలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఈ ఘటన చోటుచేసుకోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఘటనలో నలుగురు మృతి చెందగా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని, ప్రమాదం 12వ తేదీన జరిగిందని కేవలం 2వారాల్లోనే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించి ప్రభుత్వం స్పందించి నష్టపరిహారంను అందజేస్తామని వివరించారు. ప్రమాదం జరిగిన నాటి నుండి ప్రభుత్వం నిత్యం వారిపై దృష్టి సారించిందని, వారి కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో నేడు ప్రకటించిన పరిహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన రోజు వారికి చికిత్స కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, మంత్రి కేటిఆర్ గారు, నిత్యం పర్యవేక్షిస్తూ వారి కుటుంబానికి తోడుగా ఉన్నారని అన్నారు. ఈ దుర్ఘటనలో బాధితులకు నష్ట పరిహారంతో పాటు మృతుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వనున్నట్లు హామీ ఇస్తున్నామని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు అందుకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అంగవైకల్యం అయిన వారికి ఆర్టిఫీషియల్ లింబ్స్ ఇచ్చి, వారి కుటుంబ జీవనోపాధి కోసం తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు . దీనితో పాటు వారి పిల్లలకు వారు కోరుకున్న చోట రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఉచిత విద్యను అందిస్తామని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు బానోత్ జ్యోతి భర్త రమేష్, దర్మసోత్ సరోజ, భర్త లక్ష్మణ, అజ్మీరా లలిత భర్త మంగు, సందీప్ ల కుటుంబాలకు రూ. 10 లక్షలు అందజేశారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో నారాటి వెంకన్న, తెజవత్ భాస్కర్, అంగొత్ కుమార్, దేవా నవీన్, కనగాల శ్రీనివాస్ ల కుటుంబాలకు రూ. 2.50లక్షల మొత్తం రూ. 52.50 లక్షల విలువైన చెక్కులను మంత్రి పువ్వాడ అందజేశారు.

# పదోన్నతి పై వెళుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్





ఆర్టీసీ ఖమ్మం డిపోలో సుదీర్ఘకాలం ఏడిసి,కండక్టర్,మెకానికులుగా పనిచేస్తూ పదోన్నతి పొంది సత్తుపల్లి,మధిర డిపో లకు మరియు ఆర్టీసీ తనిఖీ అధికారిగా వెళుతున్న ఆర్టీసీ ఉద్యోగులు పొగాకు వెంకటకృష్ణ,రామా శ్రీనివాసరావు,కొలిపాక శ్రీహరిలను స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం సిహెచ్.వీ రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు అయిన కార్యక్రమంలో కండక్టర్ నుంచి ఎడిసిగా పదోన్నతి పొందిన పొగాకు వెంకటకృష్ణ, మెకానిక్ నుండి టెక్నికల్ ఏడిసి గా పదోన్నతి పొందిన రామా శ్రీనివాసరావు,ఏడిసి నుండి ట్రావెలింగ్ టికెట్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన కొలిపాక శ్రీహరి లను స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ఖమ్మం డిపో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు లు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతి పై వెళుతున్న వారు వారి ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందారని,అదే సందర్భంలో యూనియన్ కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొన్నార ప్రశంసించారు. ఇదే రకమైన ఒరవడి తో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ,అధికారుల మన్ననలు పొందుతూ, కార్మిక సమస్యల పరిష్కారంలో,యూనియన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పదోన్నతి పై వెళ్తున్న వారు మరిన్ని పదోన్నతులు పొంది తిరిగి ఖమ్మం డిపోకు రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిపో కమిటీ ప్రచార కార్యదర్శి పగిల్లపల్లి నరసింహారావు, కోశాధికారి రోశయ్య,డిపో కమిటీ నాయకులు యనబోతుల శ్రీనివాస్,బిపిసి రావు,ఎండి గౌస్, గుండపునేని కృష్ణ,ఎం. కృష్ణయ్య,బుగ్గవీటి లింగమూర్తి, ఉర్లకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో సంకెళ్లు తో నిరసన, బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం జడ్పీ కూడలిలో హైదరాబాద్ లోటోస్ పాండేలో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ అరెస్టు పై వైస్సార్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సంకెళ్లు తో నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి బిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేస్తున్న షర్మిలను అక్రమంగా అరెస్ట్ చేశారని , ప్రశ్నించే గొంతుకను అణిచి వెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన భారతీయ రాజ్యాంగము తో మేము సంతోషిస్తున్నాము మీరు ఇచ్చిన సమానత్వం సౌభ్రాతృత్వం మరియు సమసమాజ నిర్మాణం మొదలు పెట్టిన తమరు మాకు ఆదర్శ ప్రాయులు అయితే మీ ప్రజాస్వామ్య స్ఫూర్తి తో మేము తెలంగాణను తెచ్చుకున్నాము మా బ్రతుకులు మారతాయి అని సంతోషించాము కానీ తెలంగాణా కు కెసిఆర్ కుటుంబం రూపంలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసిన కెసిఆర్ రాజ్యాంగం లో ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా విపక్షాలను బలవంతపు నిర్బంధాలు అరెస్టు లు బీఆర్ఎస్ ప్రభుత్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం లో ఈ కెసిఆర్ అక్రమాలకు తెలంగాణ తల్లి ఆత్మ వేదన చెందుతా ఉంది అన్నారు . కావున మా నాయకురాలు శ్రీమతి వైఎస్ షర్మిల అక్క ను అక్రమము గా వేదించి బందించి కోర్టు కి తీసుకెళ్లిన విధానము చాలా బాధాకరము అన్నారు . ఇకనైనా ఈ దిక్కుమాలిన కెసిఆర్ రాజ్యాంగం ను రద్దు చేసుకొని తమరు మాకు ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని అమలు జరిగేలా చూడాలని విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమములో మర్రి శ్రీనివాస్ , రావుల గంగరాజు , గణపారపు సురేష్ , కందిమళ్ల హరీష్ , సగ్గుర్తి సుధాకర్ , గుండపనేని ఉదయ్ , గాజుల వరుణ్ , పాషా , వనపర్ల అరుణ , చంద్రకళ , బుల్లి , జానకి , రాముడు , గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# బీహార్ వాసి మృతికి అన్నం పౌండేషన్ ద్వారా అంత్యక్రియలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఇటీవల తిరుమల పాలెం పోలీస్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో బీహార్ కు చెందిన వలస కూలి మృతి చెందగా మృతుని ఆధార్ కార్డు ఆధారంగా పోలీసు వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వాళ్ళ ప్రాంతం బీహార్ రాష్ట్రం నేపాల్ బార్డర్ లో ఉండటం వలన పేదవారైనందున మృతదేహాన్ని అంత దూరం తీసుకు వెళ్ళటానికి స్తోమత లేక ఈ ప్రాంతంలో మృతుని బంధువులు ఉండుటవలన కుటుంబ సభ్యులు వాళ్లకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని వారు వచ్చి గుర్తుపట్టి మృతదేహం కుళ్ళిపోయి ఉండుటవలన పోస్టుమార్టం తర్వాత ఇక్కడే అంత్యక్రియలు చేయమని పోలీసు ద్వారా అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని పోలీసులు మార్చురీ సిబ్బంది కూరాకుల శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు సమక్షంలో స్వాధీనం చేసుకొని ఆ కుళ్ళిపోయిన మృతదేహానికి సాంప్రదాయబద్ధంగా తెల్ల వస్త్రము పూలతో సత్కరించి బల్లేపల్లిలోని వైకుంఠధామం లో కుటుంబ సభ్యుల సమక్షంలో దహన సంస్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.